RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

చిత్తూరు/తిరుపతి

సంపుటి : 2 సంచిక : 222 శుక్రవారం 15, ఆగస్టు 2025

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా




పబ్లిక్ టుడే పాఠకులకు,
జర్నలిస్టులకు, స్నేహితులకు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు

## రెడ్డి నేతలకు టీడీపీలో..
# కీలక పదవులు

- పులివెందుల, ఒంటిమిట్ట సంఘటనల అనుభవం
- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం
- వైసీపీ నేతలను నిలువరించడానికి ప్రయత్నాలు




**తిరుపతి, పబ్లిక్ టుడే ప్రతినిధి**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న రెడ్డి నేతలకు తెలుగుదేశం పార్టీలో కీలక పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల అనుభవంతో ఇక్కడ కూడా రెడ్డి సామాజిక వర్గం నేతలకు జాతీయ, రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించే అవకాశం ఉందని తెలిసింది. పులివెందుల జడ్పీటీసీ గా లతా రెడ్డి, ఒంటిమిట్ట జడ్పీటీసీ గా ముద్దుకృష్ణా రెడ్డిని పోటీ పెట్టారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఎన్నికల బాధ్యత అప్పగించారు. జగన్ మోహన్ రెడ్డిని దెబ్బకొట్టి ఘన విజయం సాధించారు. అలాగే చిత్తూరు ఉమ్మడి జిల్లాలోని వైసిపి రెడ్డి నేతలను ఎదుర్కోవడానికి ఆ సామాజిక వర్గం నేతలకు కీలక పదవులు ఇవ్వాలని భావిస్తున్నారు.ఏడాదిలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్ల ప్రాబల్యం మండలాలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించాలని భావిస్తున్నారని

- మిగతా 2లో..



## పీజీఆర్ఎస్ అర్జీలకు
# తక్షణ పరిష్కారం

### జాయింట్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను తావు లేకుండా అధికారులు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యా దరి అధికారులను ఆదేశించారు బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా రెవెన్యూ డివిజన్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు తాహసిల్దారులు మండల అధికాదరులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారం పై జిల్లా జాయింట్ కలెక్టర్ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ నరేంద్ర పాడేల్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు వచ్చిన అర్జులను నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలని ఎలాంటి అలసత్వం ఉండరాదని ఆమె కోరారు పరిష్కారం చూపులేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు పరిష్కారం చూపాలని

- మిగతా 2లో..

# 'అన్నదాత సుఖీభవ' రైతులకు వరం

### పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

**పూతలపట్టు, ఆగస్టు 14, పబ్లిక్ టుడే**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన శుభసందర్భంగా పూతలపట్టు నియోజకవర్గ రైతులు భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన. పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ట్రాక్టర్ నడపి రైతుల కృతజ్ఞతల భారీ ర్యాలీని ప్రారంభించారు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ నాయుడు మరియు ఐదు మండలాల అధ్యక్షుల సారధ్యంలో సాగిన ఈ ట్రాక్టర్ ర్యాలీ రంగంపేట క్రాస్ నుండి పూతలపట్టు మీదుగా ఆర్‌వీఎస్ కళాశాల వరకు కొనసాగింది. ఇందులో పూతలపట్టునియోజకవర్గంలోని రైతు సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ మొత్తం రైతులు “అన్నదాత సుఖీభవ రైతు రాజ్యం జయహో”, “కూటమి

- మిగతా 2లో..





# పీజీఆర్ఎస్ అర్జీలకు తక్షణ పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)



అన్నారు అర్జీదారులు వారి సమస్యలు పరిష్కారం కొరకు పిజిఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకొని పరిష్కారమే దిశగా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు పీజీఆర్ఎస్ కు వచ్చిన ఆర్జీలను పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖ దారులను జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు రెవెన్యూ రీసర్వే పోలీస్ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో వి నతలు అందజేసారని ఆమె పేర్కొన్నారు మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మండలాల్లో అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ఆసుపత్రులు తనిఖీలు చేసే సమస్యలను గుర్తించాలని ఆమె తెలిపారు అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయో పరిశీలిం చి నివేదికలు సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు పై సమస్యలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో సమిట్ల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు ప్రతి బుధవారం కచ్చితంగా పీజీఆర్ఎస్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు తెలుగులో ఎంటార్స్మెంట్ ఫిర్యాదుదారులు కి అందజేయాలని ఆమె ఆదేశించారు విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో వివిధ పిటిషన్లు వచ్చిన అర్జీలకు సంతృప్తికరమైన సేవలను అందించాలని ఆమె ఆదేశించారు సమస్యలను ఓపిగ్గా విని సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆమె ఆదేశించారు ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి చిత్తశుద్ధితో ఆ సమస్యను పరిష్కరించాలని అప్పుడే ఫిర్యాదు దారిలో సంతృప్తి చెందుతాడని ఆమె తెలిపారు బైరెడ్డిపల్లి గంగవరం పోతలపట్టు విద్యాశాఖ అధికారులతో వచ్చిన వెనుతులను ఎలా పరిష్కరించాలో ఆరా తీశారు జిల్లాలోని 10 ఎస్సీ ఎస్టీ కాలనీలో ఉచిత వైద్య సేవలు అందించడానికి దశలవారీగా జిల్లాలోని అన్ని ఎస్సీ ఎస్టీ కాలనీలో ఉచిత సేవలు అందించడానికి కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలని డీసిహెచ్ఓను డిఎంహెచ్ఓను ఆదేశించారు జిల్లాలోని అన్ని శాఖలు హెచ్ ఓ డీ లు కచ్చితంగా ఉత్తర ప్రత్యుత్తరలా కొరకు కార్యాలయాలలో ఈ ఆఫీస్ ద్వారా సెల్లు నిర్వహించాలని ఆదేశించారు కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల హెచ్వోడీలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి నేతలకు

# టీడీపీలో కీలక పదవులు?

(మొదటి పేజీ తరువాయి)

తెలిసింది. సెప్టెంబర్ మూడవ తేదీ లోపల కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసారు. ఈ నేపథ్యంలో సామాజిక న్యాయం పాటిస్తూనే రెడ్డి నేతలకు ప్రాధాన్యత కల్పించాలని భావిస్తున్నారు. తిరుపతిలో వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డిని దీటుగా ఎదుర్కొనేందుకో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని భావిస్తున్నారు. తిరుపతి పార్లమెంటు కమిటీ అధ్యక్షునిగా రెడ్డి నేతను పెట్టాలని నిర్ణయించి నట్టు విశ్వసనీయంగా తెలిసింది. అలాగే ఒకరికి జాతీయ కమిటీలో చోటుకాల్పిస్తారు. తిరుపతికి చెందిన రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి లకు ప్రాధాన్యత కల్పిస్తారని భావిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని ఎదుర్కోవడానికి వీలుగా పీలేరు ఎమ్మెల్యే, పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి పొలిట్ బ్యూరో స్థానం కల్పిస్తారని భావిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి రోజా, మాజీ ఎంపి జ్ఞానేంద్ర రెడ్డి, చిత్తూరు ఇంచార్జి విజయానంద రెడ్డిని ఎదుర్కోవడానికి రెడ్డి నేతలకు కీలక పదవులు ఇస్తారని అంటున్నారు. మాజీ మంత్రి పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సి కె బాబు, ఆయన భార్య లావణ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, పుంగనూరు ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డి లలో ఇద్దరికి కీలక పదవులు అప్పగిస్తారని అంటున్నారు.



# 'అన్నదాత సుఖీభవ' రైతులకు వరం



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం జిందాబాద్" వంటి నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మురళీమోహన్మాట్లాడుతూ.. రైతు కష్టం తెలిసిన నాయకుడు చంద్రబాబు నాయుడు ఎప్పుడూ రైతు సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వ్యవసాయ రంగానికి బలమైన మద్దతు అందించే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి, వారి భారం తగ్గించడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని, భవిష్యత్తులో కూడా రైతు అభివృద్ధే ప్రభుత్వం కర్తవ్యం" అని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రైతుల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి పోతుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసీ రాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు, చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు. సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం. చిత్రా నాయుడు. శేషాద్రి నాయుడు. మాజీ కన్వీనర్ చంద్రమౌళి నాయకులు, బాబు రావు. గణపతి నాయుడు. ఏకాంబరం. రబ్బీ వెంకటేష్. నియోజకవర్గ రైతులు నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ






**శ్రీకాళహస్తి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో గురువారం రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.శ్రీకాళహస్తి మండలం ఊరందూరు నుంచి ట్రాక్టర్లతో నాలుగు మాడవీధుల గుండా జల వినాయకుడు, పొన్నాలమ్మ గుడి మీదుగా ఏపీ సీడ్స్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున రైతులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్నదాతలు దగాకు గురయ్యారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఎరువుల



వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు, తొట్టంబేడు టిడిపి మండల అధ్యక్షుడు రావిళ్ళ ముని రాజా నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టిడిపి శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, కన్నలి ప్రతాప్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి నిదర్శనం..

# గూడూరు గంధ మహోత్సవం

**గూడూరు, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** గూడూరు పట్టణంలో వెలసి ఉన్నటువంటి హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధ మహొూత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో మత గురువుల ప్రత్యేక ప్రార్థనలతో పూలు విద్యుద్దీప అలంకరణములతో తమిళనాడు ఫకీర్ల జరబు విన్యాసములతో బుధవారం రాత్రి జరిగింది ఈ గంధ మహొూత్సవానికి గూడూరు పట్టణానికి చెందిన వారే కాకుండా తమిళనాడు తెలంగాణ నుండి కూడా భక్తులు విచ్చేశారు తెలుగు సినిమా నటుడు చలపతి రాజు దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు దర్గా వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు రియాజ్ అహ్మద్ సారథ్యంలో భక్తులకు



ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చేశారు ప్రత్యేక ప్రార్థనల అనంతరం గంధాన్ని దర్గా వద్దకు చేర్చి హజ్రత్ వారి సమాధికి లేపనం చేశారు అనంతరం దర్గా ఆవరణంలో షేక్ వలి (క్యాటరింగ్) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మత సామరస్యానికి నిదర్శనం గూడూరు గంధమహొూత్సవం అని అన్నారు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దర్గాను సందర్శించుకుంటూ ఉంటారని ఒకరికొకరు సోదర భావంతో కలిసి మెలసి గంధమహొూత్సవంలో పాల్గొంటారని ఆనందం వ్యక్తం చేశారు, దర్గా కు విచ్చేసినటువంటి ప్రతి ఒక్కరూ క్షేమంగా వారి వారి ఇళ్లకు వెళ్లాలని వారు అనుకున్నవి అల్లాహ్ దయవలన నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. సినీ నటుడు చలపతి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల కిందట దర్గాకు ప్రముఖ సినీ నటుడు భానుచందర్ గారితో కలిసి రావడం జరిగిందని మళ్లీ ఈరోజు దర్గా గంధమహొూత్సవం గురించి గురువు మగ్దూమ్ గారి ద్వారా తెలుసుకొని రావడం జరిగిందని ఇక్కడికి వచ్చి వెళ్ళిన తర్వాత నాకు సినీ అవకాశాలు చాలా వచ్చాయని చేతిలో చెయ్యేసి చెప్పు బావా అనే సినిమాలో విలన్ పాత్రను పోషించానని పెద్ద పెద్ద హీరోలతో కలిసి పనిచేసే అవకాశం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు ఇప్పుడు కూడా ఒక కోరికతో దర్గా కు రావడం జరిగిందని అన్నారు. దర్గా ముజావర్ మత గురువు మగ్దూమ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గూడూరు పట్టణంలో హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేనీ బాబా వారి దర్గా నందు రెండు గంధ మహొూత్సవాలు జరుగుతాయని ఒకటి బక్రీద్ మాసంలో హజరత్ సయ్యద్ హాషిమ్ హుస్సేని బాబా మరియు సఫర్ మాసంలో హజ్రత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గ్రంథం జరుగుతుందని ఈ గంధమహొూత్సవానికి దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ ల సూచనల మేరకు కమిటీ సభ్యుల పర్యవేక్షణలో భక్తుల నడుమ అత్యంత భక్తి శ్రద్దలతో గంధ మహొూత్సవం జరిగిందని ముఖ్యంగా షేక్ వలి క్యాటరింగ్ వారికి దర్గా కమిటీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్,షానవాజ్, సందాని బాష,గోల్డెన్ గౌస్, షబ్బీర్, యస్దాని, సైదులు, మత గురువులు మగ్దూమ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి, దిల్దార్ అలీషా బాసిత్ తమిళనాడు, ఖమర్ అలీషా అంజద్,మజహర్ అలీషా అబ్దుల్లా,గౌస్ మస్తాన్ ఖాదరి, రహమాన్ అలీషా తిరుపతి, సలీం చిష్టి, గౌస్ అలీ షా చెన్నై ఫయాజ్, షాజహాన్, అహ్మద్ బాషా, ఇస్మాయిల్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కె.వి.హాస్పిటల్లో షుగర్, బీపీ వైద్య శిబిరం

### - 80 రూపాయలకే ఇన్సులిన్

**గూడూరు, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** గూడూరు పట్టణంలోని కె.వి హాస్పిటల్లో బిబిఆర్ ఫౌండేషన్, ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈనెల 17వ తేదీన బీపీ, షుగర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజాసైన్స్ వేదిక నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. శుక్రవారం కె.వి హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో నిర్వహి హక్కులు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన ఆదివారం నిర్వహించే వైద్య శిబిరంలో 200 రూపాయలకే రెండు నెలలకు సరిపడే మందులు 80 రూపాయలకు ఇన్సులిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి కె వి హాస్పిటల్ ఆవరణంలో బిపి షుగర్ వ్యాధులకు అవగాహన వైద్య శిబిరం నిర్వహిస్తామని అవకాశాన్ని గూడూరు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాసైన్స్ వేదిక తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కె.వి హాస్పిటల్ లోని చిన్నపిల్లల, పురిటి పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ త్రివిక్రమ్ రేచర్ల, కాన్పులు,గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ కీర్తి నారా, జనరల్ షుగర్ వ్యాధి వైద్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ తోపాటు డాక్టర్ జీవీకే మెమోరియల్ నెల్లూరు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎంఎస్ కే ప్రసాద్ రెడ్డిలు పాల్గొంటారన్నారు. వైద్య శిబిరానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9441214040944 144 3287 లను సంప్రదించవచ్చు అన్నారు.

## చిన్మయ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**రామచంద్రపురం, పబ్లిక్ టుడే:** రామచంద్రపురం మండలం సి రామాపురం దగ్గర గోవర్ధనగిరి కొండపై వెలిసిన శ్రీ చిన్మయ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ధ్వజా రోహణంతో ప్రారంభమయ్యాయి. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం సి. రామాపురం దగ్గర గోవర్ధనగిరి పై వెలిసిన ఉన్న శ్రీ చిన్మయ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. సాయంత్రం ఏడు గంటలకు తిరుచ్చి వాహనము, శుక్రవారం 10 గంటలకు శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ చిన్మయ వేణుగోపాల స్వామి వారి కళ్యాణోత్సవం, సాయంత్రం ఏడు గంటలకు గరుడ వాహన సేవ, శనివారం స్వప్న తిరుమంజనం ధ్వజా వరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.



## దాడులకు పాల్పడిన నలుగురిపై కేసు నమోదు

**పాలసముద్రం-పబ్లిక్ టుడే:** పాలసముద్రం మండలంలో గత శుక్రవారం రాత్రి 8:45 గంటలకు వనదుర్గాపురం పంచాయతీకి చెందిన జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.గురుప్రసాద్ సిమెంట్ రోడ్లు నాణ్యత లేదని,కాంట్రాక్ట్ పనులకు గంగాధర్ నెల్లూరు రిచ్ నుండి తెచ్చుకోవాలని గ్రామలలో అటవీ మార్గంలో ఉన్న ఇసుకఐను తెచ్చి నాణ్యత లేకుండా సిమెంట్ రోడ్లు వేస్తున్నారని ప్రశ్నిస్తూ.పలు పత్రికలకు తెలపడంతో దీనిపై అదే గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రాంప్రసాద్,శీను రాజు, యశ్వంతు, యుగంధర్ ఈ నలుగురు యువకులు మద్యం సేవించి మా మీదే మీడియాకు తెలుపుతావా అని గురుప్రసాద్ మీద దాడులకు పాల్పడ్డారు.దీంతో గురుప్రసాద్ చికిత్స నిమిత్త కోసం తన స్నేహితుడు ద్వారా చిత్తూరుకు వెళ్లా చికిత్స నిమిత్తం అనంతరం. జిల్లా మెజిస్ట్రేట్ అధికారిని కలిసి తనకు ప్రాణహాని ఉన్నదని తనకు న్యాయం చేయాలని ఆశ్రయించడంతో జిల్లా కోర్టు పాల సముద్రం ఎస్సై చిన్న రెడ్డప్ప కు బుధవారం జిల్లా కోర్టు కేసు నమోదు చేసి విచారణ జరపాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంగా ఎస్సై చిన్న రెడ్డప్ప నలుగురు నిందితుల మీద ఫిర్యాదు నమోదు చేసుకొని గురువారం దాడులు జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించాడు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే,హత్య కేసుల్లో నిందితులు దాడులు, బెదిరింపులకు పాల్పడితే ఊరుకోనని.ఎవరైనా రెచ్చగొట్టే ధోరణులకు పాల్పడితే అలాంటి వారిని గుర్తించి చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, పల్లెల్లోని ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని, ఘర్షణలకు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై చిన్నారెడ్డప్ప హెచ్చరించారు.

## ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభం



**సదుం, పబ్లిక్ టుడే:** స్థానిక వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు ధ్వజారోహణంతో గురువారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. నాలుగు రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు పట్టువస్త్రాలను సమర్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, మల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీధర్, మోహన్ రె డ్డి, రాజన్న, పురుషోత్తం, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# యంబీయూలో వేడుకగా భారీ తిరంగా ర్యాలీ






**చంద్రగిరి, పబ్లిక్ టుడే :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో ని ఎ. రంగంపేట సమీపంలో ఉన్న సాయినాథ్ నగర్ లో గల మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో వేడుకగా భారీ తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఆగష్టు 15 న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని గురువారం 10 వేల మంది విద్యార్థులతో 4 కిలోమీటర్ల దూరం నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. మూడు వందల మీటర్ల పొడవుతో మూడు రంగుల ఖద్దర్ వస్త్రంతో తయారుచేసిన భారీ జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా జాతీయ ఐకమత్యానికి స్వాతంత్ర సమరానికి స్వాతంత్ర యోధుల విజయ పోరాటానికి చిహ్నామైన నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. యంబియు చాన్సులర్ డాక్టర్ మోహన్ బాబు, ప్రో చాన్సురల్ మంచు విష్ణు, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు, రిజిస్టార్ డాక్టర్ సారథి, చిత్ర నాయకుడు శివ బాలాజీ ర్యాలీకి ముందుగా నడుస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎందరో మహా నుభావుల త్యాగ ఫలితంగా భారతీయులంతా స్వేచ్ఛ వాయువులను పీల్చు కుంటున్నట్లు మోహన్ బాబు చెప్పారు. మూడు రంగులు జెండా నీడలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అగ్రస్థానంలో చేరుకుంటుందనటంలో సందేహం లేదన్నారు. మన పూర్వీకులు సాధించిన స్వాతంత్రాన్ని మన యువతకు అందించారని ప్రో ఛాన్సులర్ మంచు విష్ణు అన్నారు. విద్యార్థులు గొప్ప విజ్ఞానవంతులై అనుభవిస్తూ భావితరాలకు అందించాలని విష్ణు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంబియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు



**రొంపిచర్ల, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** గత ప్రభుత్వం అర్హులైన పేదలకు భూ పంపిణీలో మంజూరు చేసిన పట్టాలను రైతులకు పంపిణీ చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ పాలనలో పేదలకు భూ పంపిణీ పథకంలో బంజరు భూములకు పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. అయితే పట్టాదారు పాసు పుస్తకాల్లో తహసీల్దార్ సంతకం చేయలేదని పంపిణీ నిలిచిపోయిందన్నారు. రెవిన్యూ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని పట్టాలను పంపిణీ చేయాలని సూచించారు. తాను కొత్తగా బాధ్యతలు స్వీకరించాలని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అమరనాథ్ అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పేదలందరికీ అందించే బాధ్యత అధికారులకు ఉందని అన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోరాదని సూచించారు.అలాగే రోడ్డు మీద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని దీని వలన ప్రమాదాలు జరిగితే భారీ ప్రాణనష్టం జరుగుతుందని తెలిపారు. ఏఈ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం రైతులు ముందుకు రావాలన్నారు దీనికి ఐదు ఎకరాల భూమి ఉండాలన్నారు ఎకరాకు సంవత్సరానికి ఎరువు 32,000 వందన ప్రభుత్వం ఇస్తుందన్నారు 30 సంవత్సరాలపాటు లీజుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మండలంలో ఐదు రెవిన్యూ గ్రామాల్లో రీ సర్వే ప్రారంభమైందన్నారు. రీ సర్వేలో భూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ అమరనాథ్ తెలిపారు. సబ్సిడీతో జొన్న, మొక్కజొన్న విత్తనాల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. వీటికి 70 శాతం సబ్సిడీతో రైతులకు అందజేస్తామని పశువైద్యాధికారి ఉష తెలియజేశారు. పాడే రైతుల స్థితిగతులపై సర్వే చేశామని తెలిపారు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ పీ హెచ్ సీ లో కుక్కకాటుకు మందు కొరత ఉందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఇంటి చుట్టుపక్కల్లో ఉన్న చెత్త దెబ్బలను పూర్తిగా ఎత్తాలని సూచించారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రభులే అవకాశం ఉందని తగు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం ఎంపీడీవోను సూచించారు. గ్రామాల్లో ఇళ్ల పక్కన ఉన్న చెత్త దెబ్బలను, మురికినీటి కాలువలను శుభ్రం చేయించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, తహసీల్దార్ అమరనాథ్, సీడీపీఓ వాణిశ్రీదేవి, ఇన్చార్జి డీవైఈవో ఇందిరా, మండల పశు వైద్యాధికారి ఉష, పి ఎస్ సి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, ఏవో శ్రావణి ఎంపీటీసీలు సిరాజున్నిసా రమణమ్మ, సంపూర్ణమ్మ, సర్పంచ్ లు సుధారాణి, జీవలత, అన్సర్ బాష, ఏపీవో బాలమురళి, ఏపీఎం హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్స్‌లో నూతన రోడ్లు

**- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**




**రేణిగుంట, పబ్లిక్ టుడే:** సీఆర్ఎస్ కు తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఇక్కడ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు... రేణిగుంట సి ఆర్ ఎస్ నందు గురువారం జరిగిన స్వచ్ఛత అభయాన్ ముగింపు కార్యక్రమంలో తుడా ఛైర్మెన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు...ఈ సందర్భంగా సి ఆర్ ఎస్ ఆవరణలో దేవ సహాయం, ఇతర ఉద్యోగులతో కలసి మొక్కలు నాటి పచ్చదనాన్ని ప్రోత్సహించారు. ముందుగా సి ఆర్ ఎస్ లోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ యూనియన్ కార్యాలయాలకు వెళ్లి బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సిఆర్ఎస్ ఉద్యోగులు, వివిధ రైల్వే ఉద్యోగ సంఘం నాయకులు దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించారు. తనకు చిన్ననాటి నుంచి సిఆర్ఎస్ తో ప్రత్యేక అనుబంధం ఉందని తన తండ్రి గారు ముత్యాల రెడ్డి కూడా సిఆర్ఎస్ ఉద్యోగి అని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గుర్తు చేసారు.. ఇప్పుడు తాను తుడా ఛైర్మెన్ గా తన తండ్రి గారి జ్ఞాపకార్థం సి ఆర్ ఎస్ ఆవరణలో మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం తనకు దక్కిన గౌరవంగా భావిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఆర్ఎస్ ఉద్యోగులు మాట్లాడుతూ తమ నివాస క్వార్టర్స్ లో నూతన రోడ్లు వేయాలని అదేవిధంగా తెలుగు గంగ నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన తుడా చైర్మన్ మరో ఆరు నెలల్లో నూతన రోడ్లను వేస్తామని, తెలుగంగ పైప్ లైన్ కోసం కమిషనర్ తో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో హిమజ బాయ్, శ్రీనివాసరావు, రమేష్, రాజా రాజమోహన్, ఉద్యోగ సంఘం నాయకులు బాబు, సదాశివరెడ్డి, ముని కుమార్, శశిధర్, మునయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామకుప్పం రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



**రామకుప్పం ఆగస్టు 14, పబ్లిక్ టుడే :** మండల కేంద్రమైన రామకుప్పం ప్రధాన రహదారి విస్తరణ లో భాగంగా రోడ్డు విస్తరణ పనులను సంబంధిత అధికారులతో మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పరిశీలించారు.దాదాపు 200 కోట్ల రూపాయలతో రామకుప్పం పట్టణం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు త్వరలోనే పనులకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయనున్నారని రామకుప్పం ప్రధాన రహదారి 25 అడుగుల వెడల్పుతో పనులను చేపట్టనున్నారని ప్రజలందరూ పట్టణాభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. పట్టణ ప్రధాన రహదారి వెడల్పు చేపట్టి విద్యుత్ దీపాలు వేసే కార్యక్రమానికి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు తెదేపా ముఖ్య నేతల ఆమోదంతో రోడ్డు విస్తరణ పనుల విధి విధానాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా స్థానిక వైయస్సార్ సర్కిల్ నుండి 89 పెద్దూరు రోడ్డు వరకు రెవెన్యూ మరియు విద్యుత్ శాఖ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాలను పక్కా నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అన్ని ఏర్పాట్లు సిద్ధం

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతి, ఆగస్టు 14 :** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తారకరామా స్టేడియం నందు అత్యంత ఘనంగా నిర్వహించబడనున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. వివిధ శాఖలు వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవలు మరియు విజయాలను ప్రదర్శించేందుకు స్టాల్స్ మరియు శకటాలను ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. అనంతరం వివిధ శాఖల లో మెరుగైన సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయను న్నామనారు. ఈ స్టాల్స్ మరియు శకటాలు ప్రజలకు సంబంధిత శాఖల పనితీరును అవగాహన చేసుకునేలా, ప్రజలలో చైతన్యం కలిగించేలా ప్రదర్శించబడతాయని తెలిపారు.




## అరాచకాన్ని తరిమి కొట్టిన పులివెందుల

### సింగిల్ విండో చైర్మన్ భీమాల భాస్కర్ ముదిరాజ్




**శ్రీకాళహస్తి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** గడచిన ఐదు దశాబ్దాలుగా పులివెందుల పరిసర ప్రాంతాలలో ఆటవిక సంస్కృతిని ప్రవేశపెట్టి, భారత రాజ్యాంగాన్ని కాదని, తాత రాజారెడ్డి సృష్టించిన ప్రత్యేకమైన చట్టాలతో జగన్ రెడ్డి చేస్తున్న అరాచక చర్యలను పులివెందుల ప్రజలు ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టారని తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ భీమాల భాస్కర్ ముదిరాజ్ అన్నారు. ప్రజా స్వామ్యయుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి 6,033 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల తేడాతో గెలిచి జగన్ ఇలాకాలో ప్రజాస్వామ్యానికి ఊపిరి పోశారని హర్షం వ్యక్తం చేశారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన బహుమతే పులివెందుల జెడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి ఘనవిజయం అని, దీనితో పులివెందుల నియోజకవర్గంలో రాజారెడ్డి రాజ్యాంగం అంతం ప్రారంభమైంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం, శివ పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బృందావనాన్ని తలపించేలా పాఠశాల ఆవరణ అంతా అలంకరించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. అద్భుతమైన అలంకరణతో శ్రీకృష్ణునికి పూజని నిర్వహించి, ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ఉట్టిని కొట్టించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపా దేవి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఈ భూమిపైన తల్లి గర్భం నుంచి జన్మించి జీవించినటువంటి మహోన్నతుడు, అపార మేధావి, కర్తవ్యాన్ని బోధించే గురువు, నిత్య ఆరోగ్యంతో ఉండేందుకు సూచనలు చెప్పిన గొప్ప వైద్యుడు. శ్రీకృష్ణుడు మనకు నేర్పించిన ధర్మం ఏ మతానికి సంబంధించినది కాదు అది మానవ జీవితం అని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ అమ్మాజీ, ఇన్చార్జులు కల్పన, వాసంతి, ఎ.ఓ.సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించాలి

## - రాష్ట్ర సర్ప్ ఉద్యోగుల యూనియన్ జేపీసీ డిమాండ్






**పీలేరు, పబ్లిక్ టుడే:** మహిళ ఉద్యోగిలపై దాడిని ఖండిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర సర్ప్ యూనియన్ జేపీసీ నాయకులు డిమాండ్ చేశారు బుధవారం రాష్ట్ర సర్ప్ యూనియన్ జేపీసీ అన్నమయ్య జిల్లా లోని గుర్రంకొండ మండలానికి చెందిన మహిళా ఏపీఎం (వెలుగు) బి రజని కుమారి పై జరిగిన దాడిని ఖండిస్తూ వాయల్పాడు మండలం వెలుగు (సెర్ప్ ) ఉద్యోగులు కార్యాలయ ఆవరణలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి వెలుగు (సెర్ప్ ) ఉద్యోగులు నిరసన తెలిపారు. అనంతరం ఆ మహిళా ఏపీఎంను కలిసి పరామర్శించి ఆమెకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని భరోసా ధైర్యం కల్పించారు ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు టి. ధనంజయ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు, రాష్ట్ర జే.ఏ.సి కార్యదర్శి టి. ధనంజయ రెడ్డి, మాట్లాడుతూ "ఇలాంటి దుశ్చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని హెచ్చరించారు. విధులు నిర్వహిస్తున్న మహిళా ఎపియం పై మూకుమ్మడిగా నడి రోడ్డుపైనే చీర చింపి జడ పట్టి ఈడ్చి దాడి కి పాల్పడడం దారుణమని పేర్కొన్నారు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఆమె శ్వేచ్ఛగా విధులు నిర్వహించుకొనేవిధంగా రక్షణ కల్పించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని తెలిపారు. రాష్ట్ర జే.ఏ.సి పిలుపు మేరకు ఆమెకు న్యాయం జరిగేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగానల్ల రిబ్బిన్ ధరించి వెలుగు (సెర్ప్ )ఉద్యోగులు నిరసన కొనసాగిస్తము అని తెలిపారుఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెర్ప్ ఉద్యోగుల జే.ఏ.సి నాయకులు టి.సురేంద్ర, యం.రెడ్డప్ప జిల్లా జే.ఏ.సి నాయకులు నరోత్తమరెడ్డి, దేవసేన, అనురాధ, శంకరయ్య, శ్రీనువాసులు, పి వేంకటపతి, పి భారతి, మహేశ్వరీ, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, తులసి, రాజగోపాల్, బాబాషహేబ్ , అంజినేయులు పి.వి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ పునర్నిర్మానానికి నాయకులు కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని షర్మిల రెడ్డి తెలిపారు,కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా నియమింపబడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు జేడీ శీలం, మస్తాన్ వలిని ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం,జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీను గౌడ్,భాస్కర్ రెడ్డి,బాలరాజు రెడ్డి,రజ్జిక్, తదితరులు పాల్గొన్నారు

## దేశభక్తిని పెంపొందించాలన్నదే లక్ష్యం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** పట్టణంలోని శ్రీరాం నగర్ కాలనీ 19వ పోలింగ్ బూత్ నందు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి జాతీయ జెండాలు పంపిణీ చేశారు.వార్డు ప్రజలు జాతీయ జెండాను తమ ఇంటిపై ఎగురవేస్తామని ఆనందోత్సాహాలతో తెలియ జేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ జాతీయ జెండా మన గౌరవం, మన స్వాతంత్రం, త్యాగాల ప్రతీకని ప్రతి పౌరుడు తన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురువేయడం ద్వారా దేశానికి తన కృతజ్ఞత, నిబద్ధతను వ్యక్తపరచాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు జరుగుతున్న ఈ కార్యక్రమం మన అందరిలో దేశభక్తి జ్వాలను మరింత ప్రజ్వలింప చేస్తుందని అన్నారు.

## కొండచిలువ కలకలం



**సదుం, పబ్లిక్ టుడే:** పంటపొలల్లోకి కొండ చిలువ వచ్చిన సంఘటన మండలంలో తిమ్మానా యనపల్లె పంచా యతీ పరిధిలో జరిగింది. కొర్లకుంటవారివల్లెకు చెందిన నాగభూషణం కనకాంబరం పూల తోట సమీపంలో గురువారం ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన వారు ఓ కొండచిలువ పామును గుర్తించి భయాందోళనకు గురయ్యారు. అది ఎవరికైనా కీడు చేస్తుందని భావించి దానిని చంపేసినట్లు తెలిపారు.

## దేశభక్తి, చైతన్యాన్ని
# పెంపొందించడానికి తిరంగా ర్యాలీ

**రేణిగుంట ,పబ్లిక్ టుడే:** ప్రజలలో దేశభక్తితో పాటు చైతన్యాన్ని పెంపొందించడం కోసమే హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకురాలు, రాష్ట్ర అవన్నీ కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జి పాల్యం తేజవతి అన్నారు. రేణిగుంట పట్టణం కేంద్రంలో గురువారం బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్, శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు భారత మాతాకీ జై అనే నినాదాలు చేస్తూ పట్టణంలోని బస్ స్టాండ్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్ఫూర్తి మాట్లాడుతూ... విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకొని ర్యాలీగా భారత మాతాకీ జై అనే నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తితో జీవిస్తూ సమాజ వికాసానికి కృషి చేయాలని కోరారు. తేజోవతి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా దేశ ప్రజలలో చైతన్యాన్ని, దేశభక్తిని నింపడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగరవేయాలని సంకల్పంతో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయే విధంగా ఆపరేషన్ సింధు చేపట్టామని, శత్రు దేశాల నుంచి భారతదేశాన్ని రక్షించడంలో ముందున్నామన్నారు. అదేవిధంగా ప్రపంచంలో ఆర్థికపరంగా నాలుగో స్థానం నుంచి మూడో స్థానంలోకి వచ్చినట్లు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జాన్ మధుకర్, శ్రీనివాస్, మహేంద్ర రెడ్డి, పవన్ సింగ్, శివ, దేవరాజు, తేజ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





## త్రివర్ణాలతో వెలిగిపోతున్న

# రేణిగుంట విమానాశ్రయం




**రేణిగుంట, పబ్లిక్ టుడే**

భారతదేశం స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న తరుణంలో రేణిగుంట లోని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం అద్భుతమైన త్రివర్ణ రంగులతో అలంకరించబడింది. ప్రవేశ ద్వారం నుండి టర్మినల్, లాబీ, ఏ ట్రాఫిక్ కంట్రోల్ టవర్ వరకు ప్రతి మూలను ఈ సందర్భంగా వెలిగించారు. విమానాశ్రయంలోని ఎత్తైన స్తంభాలు ఇప్పుడు కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులలో ప్రకాశవంతంగా మెరుస్తు న్నాయి. ఇది సందర్శకులను ఆకట్టుకుంది. చెక్ ఇన్ ప్రాంతం కూడా రంగురంగుల లైటింగ్ తో ప్రకాశిస్తుంది. ఆగస్టు 15 వేడుకలకు ముందు విమానాశ్రయం అందంగా వెలిగిపోవడాన్ని చూసి ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించండి

### - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** నగరంలోని ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని రామచంద్ర పుష్కరిణీ, పట్నూలు వీధి, గిరిపురం, జ్యోతి థియేటర్ కూడలి తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, ప్రజా పిర్యాదులను కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పరిశీలించారు. అలాగే ఎస్వీయూ తారకరామ స్టేడియం లో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. పట్నూల్ వీధిలోని కూరగాయల మార్కెట్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల అసహన వ్యక్తం చేశారు. మీ ఇంటికి చెత్త వాహనం ఈ సమయంలో వస్తోంది, నీరు సక్రమంగా సరఫరా అవుతున్నాయా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి, వ్యాపార సముదాయాల నుండి ఒక ప్రణాళిక ప్రకారం తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. వాహనాలు ఒకే సమయంలో ఆయా ప్రాంతాలకు వెళ్లేలా చూడాలని అన్నారు. పట్నూల్ వీధి లోని మార్కెట్ ను శుభ్రంగా ఉంచాలని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పట్నూల్ వీధిలో జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణం త్వరగా పూర్తి చేసి, వ్యర్థాలు తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్వీయూ క్రీడామైదానంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లు అన్ని పక్కాగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మధు, మహేష్, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.







## నవంబర్ నెల దర్శన కోటా విడుదల వివరాలు



**తిరుమల, పబ్లిక్ టుడే :** నవంబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన నవంబర్ నెల కోటాను ఆగస్టు 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆగస్టు 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఆగస్టు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.

**21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల**

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఆగస్టు 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.

**21న వర్చువల్ సేవల కోటా విడుదల**

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను ఆగస్టు 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**23న అంగప్రదక్షిణం టోకెన్లు**

అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఆగస్టు 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా

శ్రీవాణి ట్రస్టు టికెట్ల ఆన్ లైన్ కోటాను ఆగస్టు 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.

**వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా**

వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆగస్టు 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల**

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఆగస్టు 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల**

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను ఆగస్టు 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.



## లక్ష్యాలకు అనుగుణంగా

# జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి పబ్లిక్ టుడే, ఆగస్టు 14 :** జిల్లాఅధికారులు తిరుపతి జిల్లా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పురోగతి సాధించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ , ఇన్చార్జ్ జోనల్ ఆఫీసర్ ఎం.టి కృష్ణ బాబు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జ్ అధికారి ఎం టి కృష్ణ బాబు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి , డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ.. విన్నూత్న ఆలోచన దిశగా జిల్లా అధికారులు తిరుపతి జిల్లా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పురోగతి సాధించాలని అన్నారు. . (ఫార్మ్ మెకనైజేషన్) వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా, రైతులు తక్కువ సమయంలో ఎక్కువ భూమిని సాగు చేయగలరు, తద్వారా పంట దిగుబడి పెరుగుతుంది అని ఆ దిశలో సంబంధిత అధికారులు కృషి చేయాలి అని అన్నారు. అధునాతన సాంకేతికను ఉపయోగించి పంట దిగుబడి లో అధునాతన పద్దతులను పాటిస్తూ పంట దిగుబడులను పెంచుకో వాలన్నారు.

సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి ఎస్.సి, ఎస్.టి వారు లబ్ధి పొందేలా చూడాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ వారు ఇచ్చిన సలహాలను తప్పకుండా పాటిస్తు, ముఖ్యమంత్రి గారి ఆకాంక్ష మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేలా జిల్లా యంత్రాంగం




అహర్నిశలు కృషి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని. అనుకున్న సమయంలోపు లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి మూడో నెలలకు ఒకసారి లక్ష్యాలను నిర్దేశించికొని వాటిని చేరుకునేలా జిల్లా అధికారులు పని చేయాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం సంబంధించి రైతులందరికీ వారి ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని మిగిలిన వారికి కూడా త్వరలోనే జమ చేయడం జరుగుతుందని, జిల్లాలో 80శాత సబ్సిడీ పై డ్రోన్ అందించామని, వినియోగం పై రైతులందరికీ అవగాహన కల్పిస్తున్నామని ఇన్చార్జి జోనల్ ఆఫీసర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్సు పథకం ఆటో కార్మికులకు పెను శాపం

### - హామీలను తక్షణమే అమలు చేయాలి: సిఐటియు

**తిరుపతి, పబ్లిక్ టుడే :** ఫ్రీ బస్సు పథకం ఆటో కార్మికుల పట్ల శాపంగా మారిందని, యువ గళంలో మంత్రి నారా లోకేష్ ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రైవేటు యాప్ రద్దు చేయాలని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తిరుపతి బస్టాండ్ వద్ద అంబేద్కర్ సర్కిల్ నందు కార్మికులు మెడకు ఉరితాలు వేసుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది . ఈ నిరసన కార్యక్రమానికి ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి వాసు అధ్యక్షతన వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్రకేవేణుగోపాల్లిమాట్లాడుత వా ఫ్రీ బస్సు పథకం లో భాగంగా మహిళల ఉచిత ప్రయాణానికి మేం వ్యతిరేకం కాదు దానిని మేము ఆహ్వానిస్తున్నాం. కానీ మాకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయమని డిమాండ్ చేస్తున్నాం. చాలామంది డిగ్రీలు చదువుకొని ఉద్యోగాలు దొరక్క ఆటో నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు.



తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటోడ్రైవర్లకు సంక్షేమ బాధ్యత నేను తీసుకుంటానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రైవేటు యాప్ ఓలా ఉబర్ రాపిడో మరియు ఇతర కొన్ని ప్రైవేటు యాప్లు ఆటో కార్మికుల ప్రజల సంపదను కొల్లగొట్టి నిలువున దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వమే తమిళనాడు కేరళ రాష్ట్రంలో లాగా యాప్ ను నిర్వహించి వారి భారీ నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్మికుల పట్ల శాపంగా మారిన జీవో నెంబర్ 21 దక్షిణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మిక సమస్యలు పరిష్కరించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి పి బుజ్జి ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి నగర ప్రధాన కార్యదర్శి జి వాసు నగర అధ్యక్షులు ఎన్ బాదుల్లా, శేషు, శీను శంకరయ్య గోపి ప్రసాద్ రాము కుప్పయ్య గణేష్, ఎం శ్రీనివాసులు కేశవులు చంద్రశేఖర్ శంకర్ రెడ్డి సుబ్బు ఏలుమలై నాగరాజు విజయ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని యువకుడు ఆత్మహత్య

**బంగారుపాలెం, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం వెలుతురు చేను పంచాయతీ అదే గ్రామానికి చెందిన ఉపేంద్ర వయసు 18 సంవత్సరాలు (తండ్రి) పి. వేలు ఇతని ప్రవర్తన సరిలేదని తల్లిదండ్రులు మందరిం



చడంతో మనస్థాపం చెంది వారి ఇంటికి ప్రక్కనే గల పొట్టేళ్ళు కట్టేసే ఒక పాకలో గురువారం ఉదయం ఉరి వేసుకుని చనిపోవడం జరిగింది. ఈ కేసును బంగారు పాల్యం శ్రీ కత్తి శ్రీనివాసులు కేసు ను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయం

**శాంతిపురం, పబ్లిక్ టుడే:** రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. వైయస్సార్ కడప జిల్లాలోని



పులివెందల జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లతా రెడ్డి విజయం సాధించారన్నారు. అలాగే ఒంటిమిట్ట జెడ్పిటిసిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం సాధించారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కొనసాగుతున్న ప్రభుత్వ తీరుకు నిదర్శనంగా ఈ ఉప ఎన్నికల తీర్పును అభివర్ణించారు. ఇంత కాలానికి ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారని కొనియాడారు.

# హైవే పనులను పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్

## - వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు ఆగ్రహం





**చిత్తూరు ఆగస్టు 14 పబ్లిక్ టుడే :-**హైవేలో నాణ్యమైన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు గురువారం నగిరి మండలంలోని చెన్నై తిరుతని మరియు రేణిగుంట నేషనల్ హైవే 716 పనులను నగిరి తణుకు నేతం కండ్రిగ వికేఆర్ పురం వద్ద టోల్గేట్ వద్ద టోల్ ప్లాజా పనులను కీళ్ల పట్టు గుడి వద్ద జరుగుతున్న నేషనల్ హైవే పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నికూడాల్లో ప్రమాదక హెచ్చరికలు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు తడుకు నేతం కండ్రిగ వీకేఆర్ పురం వద్ద టోల్గేట్ వద్ద టోల్ ప్లాజా పనులను కీళ్లపట్టు గుడి వద్ద జరుగుతున్న నేషనల్ హైవే పనుల రోడ్డు మ్యాప్ ను చూసి అధికారులకు తగిన సూచనలు జారీ చేస్తారు పనుల నాణ్యతల ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని దానితోపాటు ప్రాజెక్టును నిర్ణయిత గడువుల పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

ముఖ్య జంక్షన్స్ లో ఏడియం స్టిక్కర్లు లైటింగ్ జిబ్రా క్రాసింగ్ లైన్స్ సైన్ బోర్డులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత కన్స్ట్రక్షన్స్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో నగిరి ఆర్డీవో ఎంఆర్ఓ ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# జగన్ కోటలో తెదేపా జెండా రెపరెపలు

## - టిడిపి శ్రేణులు సంబరాలు



**కోట, పబ్లిక్ టుడే :** వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటలో తెలుగుదేశం జెండా రెపరెపలాడింది. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో గురువారం మండల అధ్యక్షులు రంగనాథ ఆధ్వర్యంలో పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలు టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపాయి. జగన్ కంచుకోట గోడలను బద్దలు కొట్టమనే సంబరాల్లో టీడీపీ నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. పులివెందులతో పాటు రాష్ట్ర మంతటా టీడీపీ నేతల సంబరాలతో పల్లెల నుంచి పట్నం వరకు అంత పసుపు మాయం అయింది. కడపలో ప్రతి గడప ఇప్పుడు పసుపుతో శుద్ధి చేయబడింది. ఈ ఎన్నికల ఫలితాలు వైసీపీ శ్రేణులను నిరాశ పరిచిన.. పులివెందుల ప్రజలకు అభివృద్ధికి బాట చూపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం ముమ్మాటికీ అభివృద్ధి కోరికునే ప్రజలదని,,అభివృద్ధికి అడుగులు నేర్పుతున్న టీడీపీ దే అని పసుపు తమ్ములు టపాసులకు పేల్చుతూ తమ విజయాన్ని జరుపుకుంటున్నారు. పులివెందులలో తొలిసారి టీడీపీ విజయం సాధించింది. 1995 నుంచి కూడా అక్కడ కాంగ్రెస్, వైసీపీలు గెలుస్తూ వచ్చాయి. ఒక కుటుంబానికి అనుకూలంగా ఉన్న జిల్లాలో టీడీపీ భారీ మెజారిటీతో గెలవడం చరిత్రను తిరగరాయడమే అని చెబుతున్నారు. టీడీపీ నేతలు. జగన్మోహన్ రెడ్డి నీ పని అయిపోయింది ఇప్పటికిప్పుడు నువ్వు నీ నియోజకవర్గంలో రాజీనామా చేసి పోటీ చేస్తే బంపర్ మెజారిటీతో టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని,ఎంతోమంది ప్రజల ప్రాణాలతో చల్లగాట మాడుకొని లిక్కర్లో ఇప్పటికే నీ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ఐఏఎస్ ఆఫీసర్లు జైలు పాలయ్యారు. రెండు మూడు రోజుల్లో నువ్వు కూడా జైలు పాలు అవడం ఖాయమని జోస్యం చెప్పారు. రాబోవు సంస్థాగత ఎన్నికలు నీకు సరైన గుణపాఠం చెప్తారని ఎయం రంగనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ధీరజ్. సహకార బ్యాంక్ చైర్మన్ నారాయణస్వామి ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్ నాగభూషణం. గౌస్ పీర్. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి






**రేణిగుంట, పబ్లిక్ టుడే:** మండల పరిధిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రగ్స్, మహిళా నేరాలపై,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెస్ విద్యాసంస్థల వరకు చేరడం ఆందోళనకరమైన విషయం అని చెప్పారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళల పట్ల జరిగే నేరాలు జరగకుండా చేపట్టే ముందస్తు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ జయచంద్ర, ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్ఐ స్వాతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాయులింగేశ్వరుడి

# సేవలో కర్ణాటక హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి కర్ణాటక హైకోర్టు జడ్జ్ చిల్లకూరు సుమలత కుటుంబ సభ్యులతో గురువారం దర్శనార్థం విచ్చేశారు, వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు,దర్శన ఏర్పాటు చేశారు, దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు జ్ఞాపిక అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## సీఆర్ఎస్‌ను

# అభివృద్ధి చేయడం నా బాధ్యత



**రేణిగుంట, పబ్లిక్ టుడే:** రేణిగుంట సిఆర్ఎస్ లో గురువారం జరిగిన స్వచ్ఛత అభియాన్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సీడబ్ల్యూ దేవ సహాయం, ఉద్యోగులతో కలిసి చెట్లను నాటారు. ముందుగా ఉద్యోగ సంఘం యూనియన్ కార్యాలయాలకు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఉద్యోగులు వివిధ రైల్వే ఉద్యోగ సంఘం నాయకులు దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఉద్యోగ సంఘ యూనియన్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో ఆరు నెలల్లో నూతన రోడ్లు వేపిస్తానని, తెలుగు పైప్ లైన్ కోసం కమిషనర్ తో చర్చించి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీపై అవగాహన ర్యాలీ




**పుంగనూరు, పబ్లిక్ టుడే:** పట్టణంలోని బసవరాజా కళాశాలలో గురువారం హెచ్ఐవి పై అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దయానంద రాజు మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా తీసుకోవాలని నివారణ పాటించాలని సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి మురళి ,జన చైతన్య సమస్త సిబ్బంది శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇరకం గ్రామ ప్రజలకు అండగా ఉంటాం

## - ఎమ్మెల్యే నెలవెల విజయశ్రీ




**తడ, పబ్లిక్ టుడే, ఆగస్టు 14 :** ఇరకం గ్రామ ప్రజలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, వెంటనే ప్రతి ఒక్కరు భూమి పూజ చేసుకుని పునాదులు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం సూళ్లూరుపేట తడ మండలం ఇరకం తిరువెంకట నగర్ కుప్పం గ్రామస్తులకు పూడి కుప్పం నందు ఇంటి నివేశ స్థలం పంపిణీ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవెల విజయ్శ్రీ, ఆర్ డి ఓ కిరణ్మయి, నెలవెల సుబ్రహ్మణ్యం తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ మంచి కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉంది అని అన్నారు. రెండు వారాలు క్రితమే ఇరకం కు వచ్చి మీ సమస్యలన్నీ కూడా దగ్గరుండి శాసనసభ్యురాలు కలిసి చూడటం జరిగింది అని తెలిపారు. మీకో చెప్పినట్టుగానే కచ్చితంగా ఆగస్టు 15వ తారీకు ముందు పట్టాలిస్తామని మీకు ఆరోజు మేమిద్దరం మాట ఇవ్వడం జరిగింది దాంట్లో భాగంగానే 14 తారీఖున మీ అందరికీ కూడా పట్టాలి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సుమారు 172 మంది కుటుంబాలకి ఇంటి స్థలం పట్టా లు ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు. రెండున్నర సెంట్లు స్థలము ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. మీకు ఇచ్చిన మొత్తం రెండున్నర సెంట్లు భూమి విలువ సుమారుగా కలిపి 10 లక్షలు మీకు ఈరోజు ప్రభుత్వం మీ చేతికి అందజేస్తుంది అని తెలిపారు. వెంటనే అందరు కూడా భూమి పూజ చేసికొని పునాదులు చేసుకోవాలి, అలాగే రెండు బోర్ వెల్ లు మంజూరు చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఇల్లు కట్టుకోవటానికి 2 లక్షల 90 వేలు ప్రభుత్వం నుంచి మీకు ఇవ్వడం జరుగుతుంది. అని తెలిపారు. ఎంపీడీవోలు, డి ఆర్ డి ఎ స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు కచ్చితంగా 35000 నుంచి 50 వేల వరకు లోన్ మంజూరు చేసి వారి ఇంటి నిర్మాణానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే ప్రతికాలనీలో కూడా సిసి రోడ్డు, డ్రైనేజ్ లు మంజూరయ్యేలా చూస్తామని తెలిపారు. ఈరోజు కేవలం 172 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన వారు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదు అందరికీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

హరిజనవాడ చెందిన వాళ్లు కూడా ఇక్కడకి రావడానికి ఇష్టపడుతున్నారు వాళ్ళందరినీ కూడా కచ్చితంగా వేరే స్థలం చూసి మన వాళ్లకు కూడా వచ్చే రెండు మూడు నెలల్లో కచ్చితంగా లేఔట్ లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఎమ్మెల్యేకి అదేవిధంగా ఇక్కడ ఉన్న లోకల్ నాయకులు ఇళ్ల స్థలాల కోసం చాలా కష్టపడ్డారని, కలెక్టర్ గా కేవలం అప్రూవ్ చేయడం వరకే నా బాధ్యత కానీ మీరందరూఅనుకున్నారు కాబట్టే ఈ రోజు ఇంతటి మంచి కార్యక్రమానికి మనం చేసుకుంటున్నాము అని అన్నారు. మీరందరూ కూడా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి పిలిచినందుకు ఇరకం ప్రజలందరికీ నా కృతజ్ఞతలు అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్లస్థలాల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. నేను మొట్టమొదటిగా ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ విషయం గురించి తెలుసుకోవడం ఈరోజు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. గత గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షాన ఉంటారని, మహిళా పక్షపాతి అని తెలిపారు. జిల్లా కలెక్టర్ కలెక్టర్ గారు పదవీ బాధ్యత చేపట్టినప్పటి నుంచి సూళ్లూరుపేట నియోజకవర్గ, తడ మండలం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వారి అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ తాసిల్దార్ శరత్ బాబు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**శ్రీకాళహస్తి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** పట్టణంలో గురువారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, బేరి వారి మండపం నుండి నాలుగు మాడ వీదులలో జాతీయ జెండాలతో నాయకులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల కమిటీ కన్వీనర్ మేళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చీకటి జీవో రద్దు చేసేంత వరకు పోరాటం

## - ప్రభుత్వానికి ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకుల హెచ్చరిక




**గూడూరు ఆగస్టు 14, పబ్లిక్ టుడే ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ పాలకులు కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా మారి వారికి అనుకూలంగా రూపొందించిన చీకటి జీఓను వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా, జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థి సంఘాలలో పనిచేసి నేడు సీఎం స్థాయిలో ఉన్నారన్నారు. నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలకీ ఊడిగం చేయాలనే ఉద్దేశ్యంతోనే చీకటి జీవో తెచ్చారని విమర్శించారు. విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులకి విద్యా సంస్థలలో ప్రవేశం లేకుండా జీవో చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సునీల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కొత్తగా పరిపాలించేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా సంస్థల్లో రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులకు ప్రశవేశాన్ని నిషేదిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దారుణమన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైతే గేట్లు పగులగొట్టి విద్యా సంస్థలలోకి దూసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి చీకటి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సునీల్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యలు పరిష్కరించకుండా చీకటి జీవో తీసుకురావడం సరి కాదన్నారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**తిరుపతి, ఆగస్టు 14, పబ్లిక్ టుడే:** ఈనెల 16న కృష్ణాష్టమి వేడుకలను పరిష్కరించుకొని తిరుపతిలోని వివిధ పాఠశాలల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు విశేషంగా కట్టుకున్నాయి. రాధాగోపికలు , చిన్ని కృష్ణులు లీలలు నాటికలు ముచ్చట గొలిపాయి. తల్లిదండ్రులు పిల్లలను చిన్నికృష్ణులు గోపికలుగా అందంగా ముస్తాబు చేసి పాఠశాలలకు తీసుకువచ్చారు. ముద్దు ముద్దు మాటలతో ముచ్చట గొలుపే ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులను పాఠశాలలో యాజమాన్యాలు, అధ్యాపకులు అభినందించారు. తుడా రోడ్ లోని నారాయణ పాఠశాలలో సాహితి బృందం ప్రదర్శించిన నృత్యం ప్రదర్శన ఆహుతలను విశేషంగా అలరించింది. తిరుమల బైపాస్ రోడ్ లో రక్తం పాఠశాలలో చిన్నారి ధార్విక్ చిన్ని కృష్ణుని వేషధారణ విశేషంగా ఆకట్టుకున్నది.